PUBLISHED FROM KAKINADA, VISAKHAPATNAM, VIJAYAWADA AP/KD-151/18-2

యదార్థగాథల సజీవ రూపం

వారధి

# ఆదాయ వనరులు పెంపొందించే విధంగా..

*(మొదటి పేజీ తరువాయి)* పాటు నైపుణ్య సామర్థ్యం పెంపోందించుకొనే అవకాశాలు న్నాయన్నారు. ఉన్నత విద్యప్రమాణాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చే విధంగా ఈ కేంద్రం దోహదపడుతుందన్నారు. ముఖ్యమంత్రి ప్రతి పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలో నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఔస్తహికులైన యువతకు వృత్తి నైపుణ్యం పెంపోందించే విధంగా ప్రభుత్వం ముందుకు వెళ్లుతుందన్నారు. జెఎన్‌టియు పరిధిలో 300 పైగా అనుబంధ కళాశాలలు ఉన్నాయని వీటిని అభివృద్ధి దిశగా ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. అన్ని కళాశాలల్లో విద్యార్థులకు ఇన్నోవేషన్ సెంటర్ ద్వారా వృత్తి నైపుణ్యం పెంపొందించి విప్రో, గూగుల్ లాంటి సంస్థలు ఉద్యోగా అవకాశాలు పెంపొందించే విధంగా కార్యక్రమాలు చేపట్టనున్నామన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి యూనివర్శిటిని ప్రవేట్ యూనివర్శిటికు ధీటుగా తీర్చిదిద్ధి అక్రిడేటెడ్ సాధించే విధంగా కృషి జరుగుతుందన్నారు. దేశంలో వున్న 200 యూనివర్శిటీల్లో రాష్ట్రంలో వున్న జెఎన్‌టియు, ఆంధ్రాయూనివర్శిటీలను మొదటి వరుసలో చేర్చే విధంగా వీటిని తీర్చిదిద్దనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ప్రోపెసర్లు, అసిస్టెంట్ ప్రోపెసర్లను భర్తి చేయనున్నారు. ప్రోపెసర్లు, అసిస్టెంట్ ప్రోపెసర్లు నిష్పత్తితో పాటు విద్యార్థులు, అధ్యాపకుల నిష్పత్తి అనుగుణంగా నియమకాలను చేపట్టడానికి సన్నహాలు చేస్తున్నామన్నారు. యూనివర్శిటీల్లో పనిచేస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించే విధంగా మంత్రుల బృందం పరిశీలించి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ఉన్నత విద్యాశాఖలో ఉన్నత విద్యను బలోపేతం చేయడానికి ప్రీ రేగ్యులేషన్, మోనటరింగ్ కమీషన్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి కృత నిశ్చయంతో ఉన్నారన్నారు. ఈ కమీషన్‌కు రిటైర్డ్ హైకోర్టు జడ్జి సారద్యంలో 11మంది సభ్యులను వివిధ రంగాల్లో నిష్టాతులైన వారిని నియమించి విద్యావిధాన్నాన్ని భలోపేతం చేసే విధంగా కార్యక్రమాలు రూపాంతరం జరుగుతున్నాయన్నారు. ఈ కమీషన్ కు యూనివర్శిటిలో జరిగే నియమకాలపై అధికారం కలిగియుండే విధంగా విధి విధానాలు ఉంటాయన్నారు. జెఎన్‌టియును సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌గా తీర్చిదిద్దునున్నట్లు మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పీజ్ రియాంబర్సు మెంటుకు కట్టుబడి వుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంఘీక సంక్షేమశాఖామాత్యులు పినిపే విశ్వరూప్, ప్రభుత్వ విప్ తాటి సెట్టి రాజా, పార్లమెంట్ సభ్యులు వంగాగీత, శాసన సభ్యులు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, జెఎన్‌టియు వైస్‌ఛాన్సలర్ రామలింగ రాజు, రిజిష్టరు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.తొలితగా మంత్రి జెఎన్‌టియు ప్రాంగణంలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థుల కోసం నిర్మించిని హాస్టల్ భవనాలతో పాటు ఇన్నో వేషన్‌రిసర్చ సెంటర్‌ను ప్రారంభించారు.